# రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం..

## వేసవితాపాన్ని తీరుస్తున్న తాటి ముంజలు

- రహదారులపై జోరుగా విక్రయాలు
- సీజనల్ వ్యాపారంతో ఉపాధి



తల్లాడ: వేసవితాపాన్ని తీర్చే తాటిముంజల విక్రయాలు జాతీయ రహదారుల వెంట జోరుగా సాగుతున్నాయి. ఇవి తినడంతో శరీరానికి చలువ చేస్తాయని వీటిని ఐస్‌యాపిల్ అని కూడా అంటారు.



తల్లాడలో జాతీయ రహదారి పక్కన ముంజల విక్రయాలు

సండే స్పెషల్

ప్రతీ ఏటా ఎండాకాలంలో కృష్ణా జిల్లా నెమలి, ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చిన్న కొరుకొండి, తాళ్లూరు వెంకటాపురం, పెద్ద కోరుకొండి, తల్లాడ మండలం వెంకటాపురం నుంచి తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. ఈ ఏడాది కూడా రోడ్డు పక్కనే చెట్ల కింద గెలలతో సహా తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. ఆటోల్లో తాటి కాయలను తీసుకెళ్లి అప్పటికప్పుడే తాటి కాయను కత్తితో కోసి ముంజలను బయటకు తీసి అమ్ముతున్నారు. తియ్యగా నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉండే వీటి లోపల భాగం నీరుగా ఉంటుంది. ఆరోగ్యానికీ, వేసవి తాపానికి, వడదెబ్బ నివారణకు ఈ ముంజలు బాగా పని చేస్తాయి. దీంతో ముంజలను కొనేందుకు వాహనాల్లో వచ్చే పోయే వారు, స్థానికులు ఆసక్తి చూపుతున్నారు. ఈ సీజన్‌లో డజను ముంజలు రూ.50 నుంచి 60 వరకు విక్రయిస్తున్నారు. ఒక్క ఆటోలో రోజుకు ఇద్దరు మనుషులు వచ్చి రూ.2 వేలు పైగానే సంపాదిస్తున్నారంటే ముంజల కోసం ప్రజలు ఆసక్తి ఎంత చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చు.

### ముంజలకు ప్రసిద్ధి తాళ్లూరు

కల్లూరు మండలంలోని తాళ్లూరు తాటిముంజలకు ప్రసిద్ధి. వందల కొద్ది తాటి చెట్లు ఉండటంతో వేసవి కాలంలో ఈ గ్రామంలోని 20 కుటుంబాలకు, ఆటో యజమానులకు కూడా ఉపాధి దొరుకుతుంది. ప్రతీ రోజు ఈ తాటి చెట్ల నుంచి కల్లు తీయటంతో పాటు తాటి గెలలను కూడా నరికి, ఆటోల్లో లోడు చేసుకొని తల్లాడ, కల్లూరు, వైరా, ఖమ్మం వరకు వెళ్తుంటారు. మామూలు రోజుల్లో వ్యవసాయం, కూలీ పని చేసుకొనే వారంతా ఈ సీజన్‌లో ముంజల వ్యాపారం చేసి ఉపాధి పొందుతున్నారు.

### టెక్నాలజీని వాడుకుంటూ..



తాటి ముంజల వ్యాపారులు నూతన టెక్నాలజీనీ సద్వినియోగం చేసుకుంటున్నారు. ఫోన్ పే, గూగుల్ పే స్కానర్లు ఏర్పాటు చేసుకొని సులువుగా వ్యాపారం చేస్తున్నారు. దీంతో చిల్లర సమస్య తగ్గటంతో పాటు సమయం ఆదా అవుతుందని వ్యాపారులు తెలుపుతున్నారు.

### ఉపశమనం పొందేలా..



కొణిజర్లలో కొబ్బరి బోండాలు విక్రయం..

కొణిజర్ల: ఎండలు మండిపోతుండటంతో కొంత మంది సీజనల్ వ్యాపారాలు చేస్తూ ఎండ నుంచి చల్ల చల్లగా ఉంచడానికి ఉపశమనం కలిగిస్తున్నారు తద్వారా వారు ఆదాయాన్ని సంపాదించుకుంటున్నారు. మండలంలో ఖమ్మం సత్తుపల్లి జాతీయ రహదారి వెంట పలువురు పలు రకాలు పండ్ల వ్యాపారాలు చేస్తూ సీజనల్ ఉపాధి పొందుతున్నారు. కొణిజర్ల సాగర్ కాల్వ సమీపంలో కొబ్బరి బోండాలు సంవత్సరంలో దాదాపు అన్ని రోజులు దొరుకుతున్నాయి. బోండా ఒక్కటి రూ.30 నుంచి రూ 50 వరకు, సీసాలలో నింపి ఇస్తే లీటర్ రూ.120 వరకు విక్రయిస్తున్నారు. మండలంలో పలువురు రైతులు పుచ్చకాయల సాగు చేసి రోడ్డు పక్కన ట్రాక్టర్‌లో పెట్టుకుని విక్రయిస్తున్నారు. కేజీ రూ.15 నుంచి రూ 25 వరకు కాయ సైజును బట్టి విక్రయాలున్నాయి. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల వీటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అదేవిధంగా పల్లిపాడు నుంచి వైరా శాంతినగర్ వరకు తాటి ముంజలను పలువురు ఆటోలలో ముంజలు తీసుకవచ్చి విక్రయిస్తున్నారు. ముంజలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని వీటితో పాటు ఎండ వేడి నుంచి ఉపశమనం కూడా లభిస్తుందని చెబుతున్నారు. వాహనదారులు బాగానే కొనుగోలు చేస్తున్నారని విక్రయాలు ఆశా జనకంగా ఉన్నాయని ముంజల అమ్మకం దార్లు చెబుతున్నారు.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న పుచ్చకాయలు

### ఆరోగ్యానికి మంచిది



తాటిముంజలు సహజ సిద్ధంగా తయారవుతాయి. వేసవిలో వీటిని ఇతర ప్రాంతాల నుంచి వచ్చి విక్రయిస్తుంటారు. లేత ముంజల్లో నీరు బాగా ఉండటంతో ఇవి తినడంతో వేసవి తాపం నుంచి బయటపడొచ్చు. వడదెబ్బకు గురికాకుండా ఉండొచ్చు. ప్రతీ సీజన్‌లో మేము ముంజలు తప్పక తింటాం.

– మిట్టపల్లి నరసింహారావు, తల్లాడ

### రోజుకు రూ.1,000 ఆదాయం



ప్రతీ రోజు ముంజలు తీసుకొని అమ్మితే రోజుకు రూ.1,000 ఆదాయం వస్తుంది. రహదారిపై వచ్చే పోయే వారు చలువ చేసే ముంజలను కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. అన్నీ ఖర్చులు పోను మాకు కూలి గిట్టుబాటు అవుతోంది. మే నెలాఖరు వరకు వ్యాపారం బాగానే ఉంటుంది.

– గాజుల వెంకటేశ్వర్లు, తాళ్లూరు, ముంజల వ్యాపారి

### తాళ్లూరు ప్రసిద్ధి



మా గ్రామం తాళ్లూరులో వందల సంఖ్యలో తాటి చెట్లు ఉంటాయి. దారి పొడవునా తాటి చెట్లు ఉండటంతో కల్లుతో పాటు ముంజలు తయారవుతాయి. గెలలను కోసి పట్టణాలకు తీసుకెళ్లి అడిగిన వారికి అప్పటికప్పుడే తాటి కాయను కత్తితో కోసి ముంజలను బయటకు తీసి అమ్ముతుంటాం.

– పులిచర్ల రామక్రిష్ణ, తాళ్లూరు

## క్లుప్తంగా

### బాధ్యతలు చేపట్టిన ఎస్సై



రామారావు

వైరా: వైరా పట్టణ నూతన ఎస్సైగా పుష్పాల రామారావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇప్పటి వరకు ఖమ్మం టాస్క్‌ఫోర్స్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

### చెరువు పూడికతీత పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న యాజమాన్యం

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లి ఊరచెరువులో సత్తుపల్లి సర్వారాయ షుగర్స్ కిన్లే కంపెనీ ఆధ్వర్యాన పూడిక తీత పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఏఈ లక్ష్మీనారాయణ, కిన్లే యాజమాన్యం పాల్గొన్నారు.

### మధుసూదనరావు చిరస్మరణీయుడు



నివాళులర్పిస్తున్న నాయకులు

కొణిజర్ల: మండలంలో సీపీఎంకు బీజం పోసి పార్టీని బలోపేతం చేసిన నాయకుడు సంక్రాంతి మధుసూదనరావు అని సీపీఎం జిల్లా నాయకులు కొప్పుల కృష్ణయ్య, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు తాతా పద్మ కొనియాడారు. శనివారం మండలంలోని కొండవనమాల, చిన్నగోపతి, లక్ష్మీపురం, చిన్నమునగాల, తుమ్మలపల్లి, కొణిజర్ల, సింగరాయపాలెం, గోపవరం, కాచారం గద్దలగూడెం, సిద్దిక్‌నగర్ గ్రామాల్లో మధుసూదనరావు సంతాప సభలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కుటుంబరావు, గ్రామ శాఖల కార్యదర్శులు, నాయకులు ఉన్నారు.

### గ్రామ, వార్డు కమిటీలను పూర్తి చేయాలి



కమిటీలను ఎన్నుకుంటున్న నాయకులు

మధిర: టీడీపీ గ్రామ, వార్డు కమిటీలను త్వరగా పూర్తి చేయాలని పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. మధిర టీడీపీ కార్యాలయంలో శనివారం పార్టీ గ్రామ, వార్డు కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలోని కడపలో ఈనెల 27, 28 తేదీల్లో జరిగే మహానాడు నాటికి జిల్లాలోని అన్ని కమిటీలను పూర్తి చేయాలన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్య, నాయకులు చేకూరి శేఖర్ బాబు, మల్లాది హనుమంతు రావు, మార్నీడు పుల్లారావు, వేమూరు సునిల్, చెరుకూరి కృష్ణారావు, వంగాల రామకోటి, గద్దం రమేష్, చావా శివాజి, నాగేశ్వరరావు, మన్నెపల్లి రత్నకుమారి, కోనేరు రాణి, అంగడాల పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న తహసీల్దార్ చందర్

బోనకల్: భూ భారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్లు పున్నం చందర్, రాంబాబులు కోరారు. మండలంలోని చిరునోముల, మోటమర్రి గ్రామాలలో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. చిరునోములలో 85, మోటమర్రిలో 160 దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయన్నారు. రైతులు చేసుకున్న ప్రతీ దరఖాస్తుకు జవాబుదారీతనం ఉంటుందన్నారు. ఆత్మాక మిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, ఆర్‌ఐలు నవీన్, మైథిలీ, సిబ్బంది ఉన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలి



మాట్లాడుతున్న రాంబాబు

బోనకల్: గోదావరి జలాలను పాలేరు రిజర్వాయర్‌కు అనుసంధానం చేసే సీతారామ ప్రాజెక్ట్‌ను సత్వరమే పూర్తి చేసి సాగర్ ఆయకట్టుకు తాగునీరు అందించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో తెలంగాణా రైతుసంఘం ఆధ్వర్యంలో శనివారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు అవసరమైన నిధులను కేటాయింపులు చేయడం లేదని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వినోభానగర్ దగ్గర ఆగిన ప్రధాన కాల్వ పనులు 17 నెలల నుంచి జరగడం లేదన్నారు. యుద్ధ ప్రాతినదికన సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పాలేరు రిజర్వాయర్‌కు అనుసంధానం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం గ్రామకమిటీని ఎన్నుకోగా సంఘం అధ్యక్షుడిగా కొప్పుల తిరుపతిరావు, కార్యదర్శిగా బొడ్డుపల్లి నాగచంద్రుడు, ఉపాధ్యక్షులుగా దారగాని ఏడుకొండలు, కొమ్ము శంకర్‌రావు, ముంగి స్వామితో పాటు పది మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, కొంగర వెంకటనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### రైతుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు



మాట్లాడుతున్న దివ్వెల వీరయ్య

ఎర్రుపాలెం: రైతుల సమస్యలపై త్వరలో ఐక్య ఉద్యమాలు చేస్తామని తెలంగాణా రైతు సంఘం నాయకులు దివ్వెల వీరయ్య అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో రైతులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలకేంద్రంలో ఈనెల 19న నిర్వహించే రైతుసదస్సుకు పెద్ద ఎత్తున రైతులు తరలిరావాలని కోరారు. భూభారతి చట్టంలో పట్టాదారు కాలంతోపాటు అనుభవందారు కాలం పునరుద్దరణ చేయాలన్నారు. సీపీఎం మండల కమిటీ కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు, నాయకులు లగడపాటి అప్పారావు, కొండెపాటి శివయ్య, సగ్గుర్తి సంజీవరావు, కొండెపాటి గురవయ్య, నరసింహారావు, రమేష్, దుర్గారావు, శ్రీను, నాగేశ్వరరావు, రమేష్, రామారావు తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న హెచ్‌ఎం సుబ్బారావు

చింతకాని: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందజేస్తున్నట్టు హెచ్‌ఎం సుబ్బారావు అన్నారు. మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు సుధాకర్ రావు, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాస్, సీతారామిరెడ్డి, నూర్జహాన్ బేగం, సునిత, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని కామిశెట్టి కల్యాణ మండపంలో వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999–2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకుని అప్యాయంగా పలకరించుకుని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరసింహరావు, అల్తాఫ్, భిక్షపతి, సైదులు, స్వరాజ్యం, దీప, లంధర్, సతీష్, మురళి, రాము, హనుమంతరావు, గోపి, సత్యనారాయణ, నరసింహరావు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారం




విద్యార్థులను అభినందిస్తున్న వెంకటవీరయ్య

సత్తుపల్లి: సత్తుపల్లి మండలం రామానగరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సిరిసాని పాపారావు జయంతిల కుమారుడు చరణ్ ఇంటర్‌లో 980 మార్కులు, కుమార్తె హర్షిత 440 మార్కులు సాధించగా వీరిని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం శాలువాతో సత్కరించి అభినందించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మోటపోతుల వెంకటేశ్వరరావు, విజయ్, చంటి, పుల్లారావు, శేషగిరి పాల్గొన్నారు.

కల్లూరురూరల్: మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు వివాహ, శుభ కార్యక్రమాల్లో హాజరయ్యారు. నాయకులు కట్టా అజయ్‌కుమార్, నాయకులు చిత్తలూరి రామారావు, గొల్లమండల ప్రసాద్, వెంకటేశ్వరరావు, పెద్దబోయిన మల్లేశ్వరరావు, తోటపల్లి రవి, పైల విశ్వనాథం, సీహెచ్ కిరణ్, నారాయణరావు ఉన్నారు.

### ఘనంగా సరువుల ఊరేగింపు



సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట పెద్దముత్తల్లి తిరునాళ్ల సందర్భంగా శనివారం సరువులను ఊరేగింపు నిర్వహించారు. ఈ మేరకు స్థానిక జవహర్‌నగర్ నుంచి రింగ్ సెంటర్ మీదుగా అయ్యగారిపేట వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్ బోల్తా

ముదిగొండ: మండలపరిధిలోని చిరుమర్రి సమీపంలో పెద్దమండవకు చెందిన ఓ ఇసుక ట్రాక్టర్ శనివారం బోల్తాపడింది. ట్రాక్టర్ బోల్తా పడటంతో ట్రక్కులోని ఇసుక రహదారిపై పడింది. ఆ సమయంలో రహదారిపై ఎటువంటి వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పిందని, ఇసుక ట్రాక్టర్‌లు వేగంగా వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రతీ రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

కల్లూరురూరల్: పట్టాదారు పాస్‌పుస్తకం ఉన్న ప్రతీ రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని కల్లూరు వ్యవసాయ శాఖ అధికారి రూప కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. 2025 జనవరి 1 నాటికి డిజిటల్ సైన్ అయిన ప్రతీ రైతు ఆధార్‌కార్డు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ లింక్ అయిన ఫొటోతో సంబంధిత అధికారులను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ సెంటర్ పోర్టల్‌లో రైతుగుర్తింపు సంఖ్య ఫార్మర్ ఐడెంటిటీ నంబర్ నమోదు చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధి పొందాలంటే 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని తెలిపారు.

### పోగొట్టుకున్న ఫోన్లు అందజేత



ఫోన్లు అందజేస్తున్న సీఐ మురళి

ముదిగొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురు పలు సందర్భాల్లో పోగొట్టుకున్న ఫోన్లను రికవరీ చేసి సీఐ మురళి శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు అందజేశారు. పోగొట్టుకున్న ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ ఎస్సైలు శ్రీకాంత్, హరితలు తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో పూజలు

ముదిగొండ: ముదిగొండలోని వృద్ధగిరి కొండపై శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ ధ్వని, తోరణపాక ఇష్వక్సేన పూజ, పుణ్యాహం, అంకురార్పరణ, అగ్నిప్రతిష్టాపన, నిత్యహోమం, ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రాత్రి స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నట్టు అర్చకులు రొంపిచర్ల చిన్ననరసింహాచార్యులు తెలిపారు. 12న నిత్యహోమం, గరుడ సేవ, 13న చక్రస్నానం, పవళింపు సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## ఉన్నత లక్ష్యాలు సాధించండి..

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



సాయిచరణ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, తదితరులు

సత్తుపల్లిటౌన్: తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిలో శనివారం స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థి సాయిచరణ్ పదో తరతగతిలో 558 మార్కులు సాధించగా శనివారం అతన్ని అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. డాక్టర్ మట్టా దయానంద్, ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాలు ప్రారంభం



కొణిజర్ల: శిబిరాన్ని ప్రారంభిస్తున్న హెచ్‌ఎం

కొణిజర్ల: మండలంలోని కొణిజర్ల, తనికెళ్ల, సింగరాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం వేసవి శిక్షణా శిబిరాలు ప్రారంభించారు. తనికెళ్లలో ఎంఈఓ డి.అబ్రహం, కొణిజర్ల, సింగరాయపాలెంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు యం. శాంతకుమారి, కె.లక్ష్మినారాయణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ పాఠశాలలో 100 మందికి మించకుండా డ్రాయింగ్, డ్యాన్సింగ్, యోగా, కంప్యూటర్, ఆటలు వంటి వాటిలో 15 రోజుల పాటు రోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పీడీ శ్రీనివాస్, రామ్మోహన్, పవన్, రమేష్, ప్రసాద్, నాగరాజు, ఏపీపీ అధ్యక్షురాలు జ్యోతి పాల్గొన్నారు.

### నేటి నుంచి ముదిగొండలో..

ముదిగొండ: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నుంచి ఈనెల 25వరకు వేసవి శిబిరం నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎం కంభంపాటి శాంతి తెలిపారు. ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## వీర సైనికులకు నివాళులు



వేంసూరు: నివాళులర్పిస్తున్న నాయకులు



ఏన్కూరులో..

కారేపల్లి: ఆపరేషన్ సింధూర్‌లో వీరమరణం పొందిన జవాన్లకు మండల పరిధిలోని మాణిక్యారం గ్రామ ఉపాధి హామీ కూలీలు పని ప్రదేశంలో జాతీయ పతాకాలతో శనివారం నివాళులర్పించారు. తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరులను దేశం గుర్తించుకుంటుందని, వారి త్యాగం వృథాకాదన్నారు. ఉపాధి హామీ మేట్ల సంఘం మండల అధ్యక్షుడు భూక్యా లక్ష్మణ్, చాగంటి వెంకటేశ్వర్లు, రవి, కోటయ్య, రమేష్, ప్రసాద్, రాంబాబు, గణేష్, తరుణ్, అశోక్ ఉన్నారు.

ఏన్కూరు: మండల పరిధిలోని తూతకలింగన్నపేట గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీలు వీరమరణం పొందిన మురళినాయక్‌కు పనిప్రదేశంలో నివాళులర్పించారు.

వేంసూరు: దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన మురళీనాయక్ చిత్రపటానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం భీమవరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు,బిస్కెట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. వంట్లా చంటి, విశ్వేశ్వరరావు, సోమిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బారావు, వెంకటేశ్వరరావు, వేణు, జగన్‌మోహన్‌రావు, నరేంద్ర, కాంతరెడ్డి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.



కారేపల్లి: జవాన్లకు నివాళులర్పిస్తున్న ఉపాధి హామీ కూలీలు